## గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేసి దరఖాస్తుల స్వీకరించాలి



### అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
### రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

***కొత్తగూడెం కలెక్టరేట్ జనవరి 19 ప్రజాజ్యోతి***

రేషన్ కార్డులు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన ,సీఈఓ నాగలక్ష్మి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు,ఎంపీవో లు , మున్సిపల్ కమిషనర్, లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారుల సందేహాలను నివృత్తి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 20 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



పేరుకే మల్టీ, సూపర్ స్పెషాలిటీ..
ఆసుపత్రుల లోపలంతా డొల్లే
అరకొర వసతులతో అధిక బిల్లుల వసూళ్లు
నిబంధనల ఉల్లంఘనపై చర్యలు శూన్యం
వైద్యాధికారుల తీరుపై పలు విమర్శలు



ఈసిజి రూమ్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరా

# ప్రై'వేటు' పై...
# పర్యవేక్షణేది..?

5 లో..

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల సంఖ్య ఏటికేడు పెరుగుతున్నా వాటి పర్యవేక్షణపై వైద్యారోగ్యశాఖ నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యసేవలను వ్యాపారంగా మలుచుకున్న కొందరు.. వైద్యం పట్ల అవగాహన లేకపోయినా మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నెలకొల్పి.. వైద్యులు, సిబ్బందిని నియమించి కార్పొరేట్ తరహాలో సాధారణ వైద్యం అందిస్తున్నారు. చట్ట నిబంధనలకు విరుద్ధంగా పరిమితుల్లేని కార్యకలాపాలు చేస్తూ.. పర్యవేక్షణ అధికారులకే అనైతిక హుకుమ్ ను జారీ చేస్తున్నారు. ఇలాంటి ఆసుపత్రుల నిర్వహణకు వైద్య ఆరోగ్య శాఖ నుండి నిర్దిష్టమైన నిబంధనలు ఉన్న.. వాటిని గుడ్డిలో మెల్ల లాగా ఆసుపత్రిల యాజమాన్యం చూపిస్తూ ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సైతం తూతూ మంత్రంగానే విధులు నిర్వహిస్తు.. ఉదాసీనత ఉద్యోగాలు చేస్తున్నారు.



## ప్రేమ వివాహమా...
# కిడ్నాపా...?

– దద్దరిల్లిన పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్..
– పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన సేవాలాల్ సేన నాయకులు
– పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఓరెత్తిన జనం

***కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 19 (ప్రజాజ్యోతి ):***

పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గందరగోళం నెలకొంది. ఒక ప్రేమ వివాహంమా లేక కిడ్నపా అనే విషయంలో ఈ నెల 16వ తారీఖున వచ్చిన కిడ్నాప్ ఫిర్యాదు మేరకు పోలీసులు గుర్తించి స్టేషన్ కు తీసుకురావడం జరిగింది.. ఈరోజు సాయంత్రం కిడ్నాప్ కేసు విషయంలో నిందితుడిగా ఉన్న అబ్బాయిని ట్రేస్ ఔట్ చేసిన పోలీసులు స్టేషన్ కు తీసుకు రావడంతో అబ్బాయి తరుపున మొత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాళాల్ సేన నాయకులు వందల సంఖ్యలో వచ్చి పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి నినాదాలతో ఒరెత్తించారు.. హుటాహుటిన అప్రమత్తమైన పాల్వంచ డివిజన్ పోలీసులు పరిసర కొత్తగూడెం పోలీస్ బలగాలను పిలిపించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ చొరవతీసుకొని

మిగతా 2 లో...

## విద్యుత్ రంగ కార్మికుల
# సేవలు వెలకట్టలేనివి

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం



2 లో...

ఇల్లందు మునిసిపాలిటీలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ

అనుమతి లేకుండా బహుళ అంతస్థుల నిర్మాణం

15వ వార్డులో జరుగుతున్న నిర్మాణంపై చర్యలు శూన్యం

భూ కబ్జాలకు పాల్పడుతున్న ఓ విద్యాసంస్థల అధినేతలు

అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

భూ కబ్జాదారులు, అధికారులకు మధ్యవర్తిత్వం చేస్తున్న ఎస్ బి కానిస్టేబుల్..?



## ప్రభుత్వ స్థలాల్లో...
# అక్రమ నిర్మాణాలు..?

2 లో..

దినదిన అభివృద్ధి చెందుతున్న పురపాలక పట్టణం ఇల్లందులో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. కోట్ల విలువ కలిగిని ఆస్తులపై రెవిన్యూ శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో భూ భకాసురులు కబ్జాలకు తెరలేపుతున్నట్లు తెలుస్తుంది. కొందరు బడా బాబులు ఏకంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 15వ వార్డులోని 609 సర్వే నెంబర్లో ఓ విద్యా సంస్థ నిర్వహాకులు వ్యవహరిస్తున్న తీరు ఈ భూ ఆక్రమణ, అక్రమ నిర్మాణాల అనైతిక చర్యలకు అడ్డం పడుతుంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ప్రేమ వివాహమా... కిడ్నాపా...?





(మొదటి పేజీ తరువాయి... )

ఇరువర్గాలతో చర్చించి వారి కుటుంబ సభ్యులు పెద్దమనుషులు మరియు అబ్బాయి అమ్మాయితో ప్రత్యేక కౌన్సిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ సతీష్ మాట్లాడుతూ.. ఈ నెల 16వ తేదీన అమ్మాయి తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరిగింది..వారిని గుర్తించి ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి విచారించగా అమ్మాయి కొద్ది సేపు నేను ఇష్టపూర్వకంగా వెళ్లానని కొద్ది సేపు నాకు ఆ అబ్బాయి ఇష్టం లేదని బలవంతంగా తీసుకు వెళ్ళారు అని చెప్పింది అని తెలిపారు..ఇద్దరూ కూడా మేజర్లు అని అమ్మాయి చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఇద్దరినీ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుమన్,రాఘవయ్య,కొత్తగూడెం ఎస్సైలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఐ.ఎన్.టి.యు.సి ముఖ్య కార్యకర్తల సమావేశం



*కొత్తగూడెం సింగరేణి, జనవరి 19 ప్రజాజ్యోతి:*

స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ , ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా , ఉద్యోగుల పిల్లల డిపెండెంట్ ఉద్యోగ వయోపరిమితి 35 సంవత్సరముల నుండి 40 సంవత్సరం వరకు సాధించామని , ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 % శాతం ఉద్యోగాలు , సింగరేణిలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇప్పించామని ,నూతనంగా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు లీవ్స్ ఇప్పించామని , అప్రెంటిస్ ట్రైనింగ్ ఉద్యోగులకు ఎక్కడి వారికి అక్కడే ట్రైనింగ్ ఇచ్చే విధంగా యాజమాన్యాన్ని ఒప్పించామని తెలియజేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల , ఉద్యోగుల అలవెన్స్ లపై ఆదాయ పన్ను రద్దు చేపించే విధంగా పనిచేస్తుందని తెలియజేశారు.ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ , రావి నాగేశ్వరరావు , పోశం శ్రీనివాస్ , కొమురయ్య , ప్రసన్న, రామారావు బాలాజీ నాగేశ్వరరావు ,చెన్నకేశవరావు,, సీతారాం, కోటి ,దావూద్,పొట్టి కిరణ్, రెడ్డి, రాజు శ్రీధర్, బాలకృష్ణ ,సురేష్, మురళి, భాష ,శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, శ్రీనివాస్ ,నజీర్, మోహన్ ,మహేష్, యాకూబ్ , రాము ,షరీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ స్థలాల్లో.. అక్రమ నిర్మాణాలు..?

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 19 ప్రజాజ్యోతి :*

దినదిన అభివృద్ధి చెందుతున్న పురపాలక పట్టణం ఇల్లందులో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. కోట్ల విలువ కలిగిని ఆస్తులపై రెవిన్యూ శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో భూ భకాసురులు కబ్జాలకు తెర లేపుతున్నట్లు తెలుస్తుంది. కొందరు బడా బాబులు ఏకంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 15వ వార్డులోని 609 సర్వే నెంబర్లో ఓ విద్యా సంస్థ నిర్వహాకులు వ్యవహరిస్తున్న తీరు ఈ భూ ఆక్రమణ, అక్రమ నిర్మాణాల అనైతిక చర్యలకు అద్దం పడుతుంది.

### సుమారు వెయ్యి ఎకరాలు..

సిరుల మాగానికి పుట్టినిల్లుగా పేరొందిన ఇల్లందు ప్రస్తుతానికి అభివృద్ధి వైపు వరివడిగా అడుగులు వేస్తుంది. బ్రిటీష్ పాలనలోనే బొగ్గు నిక్షేపాలకు ఎంతో పేరుగాంచిన ప్రాంతంగా బొగ్గుటగా గుర్తించబడింది. అయితే ఇక్కడంతా గనుల తవ్వకాల కార్యకలాపాలు ఎక్కువగా ఉండడంతో జనసంచారం అప్పట్లో తక్కువగా ఉండేది. ప్రస్తుతానికి ఈ ప్రాంతం పురపాలక నగరంగా దినదిన అభివృద్ధి చెందింది. దీంతో ఇక్కడి స్థలాలకు రెక్కలు వచ్చాయి. అయితే ఈ ప్రాంతం అంతా ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అధీనంలో ఉండడంతో అక్కడి స్థలాలన్ని ప్రభుత్వానికి చెందినవే ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ ప్రధానంగా సర్వే నెంబర్ 609 లోనే సుమారు వెయ్యి ఎకరాల వరకు స్థలం ఉంది. ఇందులో ప్రస్తుతానికి 900 ఎకరాలు సింగరేణి ఆధీనంలో ఉండగా మిగిలిన సుమారు వంద ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అయితే ఈ సర్వే నెంబర్ గల ప్రాంతంలోనే జననివాసం, పట్టణ పరిధి ఎక్కువగా ఉండడంతో ఈ భూమి విలువ విపరీతంగా పెరిగింది. దీనినే అదునుగా భావించిన కొందరు భూ కబ్జాతో పా టు అక్రమ నిర్మాణాలకు తెరలేపి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

### అక్రమ నిర్మాణాలకు కేరాఫ్...

ఇక్కడి ప్రభుత్వ స్థలాల్లో ఎంతో మంది నిరుపేదలు చిన్నపాటి షెడ్ లు, గృహాలు నిర్మించుకుని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కాని 15వ వార్డు లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఓ విద్యా సంస్థ మాత్రం భూ కబ్జా అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీళ్లకున్న రాజకీయ ,ఆర్థిక బలంతో సంబంధిత అధికారులను మభ్యపెట్టి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమణ చేయడమే కా కుండా బహుళ అంతస్తుల నిర్మాణానికి కూడా మునిసిపాలిటీ శాఖ నుండి ఎ లాంటి అనుమతులు తీసుకోకుండా కట్టడాలు నిర్మిస్తున్నారు. అయితే ఈ వ్యవహారం అంతా అక్కడి కొందరి సంబంధిత అధికారుల కనుసన్నుల్లోనే నడుస్తుందన్న పుకారు ఉంది. దీంతో ఈ విద్యా సంస్థల యజమానులు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, అనుమతిలేని కట్ట డాలు చేస్తూ రెచ్చిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అనైతిక వ్యవహారంలో ప్రధానంగా ఎస్ బి ( స్పెషల్ బ్రాంచ్ ) కానిస్టేబుల్ చక్రం తిప్పుతున్నట్లు వినికిడి. అటు భూ కబ్జాదారులను, ఇటు సంబంధిత శాఖ అధికారులను సమన్వయం చేస్తూ స్పెషల్ బ్రాంచ్ పనిని సమర్థవంతంగా కన్వినెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఎస్ బి కానిస్టేబుల్ కు ఈ వ్యవహారంలో మితిమీరిన మధ్య వర్తిత్వం ఎందుకో తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ స్థలాల కబ్జా, అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం..

**ఇల్లందు తహసీల్దార్**
**కె. రవి కుమార్**



15వ వార్డులోని కొంత స్థలం విషయంపై కొన్ని ఫిర్యాధులు ఉన్నాయి. దానిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నాం. అట్టి స్థలం ప్రభుత్వానిదే అని తేలితే తప్పక చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ స్థలాలను ఆక్రమణకు తెరలేపితే ఉపేక్షించబోము. మా అధికారులు అట్టి స్థలంపై పూర్తి స్థాయిలో నివేదిక సిద్ధం చేస్తున్నారు.

### జాయింట్ సర్వేను నిర్వహిస్తాం..

**ఇల్లందు పురపాలక కమీషనర్**
**శ్రీకాంత్**



15వ వార్డులో కొన్ని అనుమతి లేని నిర్మాణాలు చేపడుతున్నట్లు మా దృష్టిలో ఉంది. అయితే ఆ స్థలం ప్రభుత్వానిదా... కాదా.. అన్నది రెవిన్యూ అధికారులు తేల్చాల్సి ఉంది. రెవిన్యూ , కమీషనర్ రెండు శాఖల అధికారులతో ఈ ఫిర్యాదుల పై జాయింట్ సర్వే నిర్వహిస్తాం. తదుపరిగా చర్యలు తీసుకుంటాం. అనుమతిలేనిదే ఎలాంటి కట్టడాలు నిర్మించవద్దు.

## గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేసి దరఖాస్తుల స్వీకరించాలి

(మొదటి పేజీ తరువాయి... )

అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన ( సామాజిక ) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని, ఇప్పటికే గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రెపటి లోగా పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలో సమాచారం సేకరించేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలన్నారు. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరి కి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందన్నారు.

## విద్యుత్ రంగ కార్మికుల సేవలు వెలకట్టలేనివి: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

*భద్రాచలం, జనవరి 19 (ప్రజాజ్యోతి ):*

విద్యుత్ రంగ కార్మికులు ప్రజలకు, రాష్ట్ర ప్రగతికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ముద్రించిన 2025 డైరీ, వాల్ క్యాలెండర్ లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు అధ్యక్షత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం అమలులో విద్యుత్ రంగ కార్మికుల శ్రమ కీలకమైందన్నారు. విద్యుత్ ఉత్పత్తి పంపిణీ సక్రమంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి సక్రమంగా ఉంటుందని పేర్కొన్నారు. వరదలు.. వర్షాలు వచ్చినా ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా 24 గంటలూ సేవలందిస్తున్న విద్యుత్ రంగ కార్మికులు నిజమైన ప్రజా సేవకులని కొనియాడారు. రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. సీఐటీయూ సంఘంలో హక్కుల కోసం నిర్వహించే పోరాటాలన్నీ విజయవంతం కావాలని తెల్లం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కుమారాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్, జాయింట్ సెక్రటరీ బొల్లి వెంకటరాజు, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ చంద్రారెడ్డి, వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు ఎం. ప్రసాద్, కె.మధు సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు స్వప్న, వెంకటేశ్వరరావు, కుమారస్వామిలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదే – ఎమ్మెల్యే కోరం

### –కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**టేకులపల్లి, జనవరి 19,ప్రజాజ్యోతి:**

భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఉమ్మడి సులానగర్ పంచాయతీలో 70 కుటుంబాలు బిఆర్ఎస్ ను వీడి ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులకు అపారమైన రాజకీయ అనుభవం ఉందని, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని రైతులు, బడుగు, బలహీన వర్గాల వారందరికీ ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజాపాలన అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి, మన దేశ సాధనకైనా కాంగ్రెస్ పార్టీ పోరాడి దేశాన్ని కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలు పేదలకు, రైతులకు ఉపయోగపడ పడుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన పేదలకు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, లక్కినేని శ్యామ్, శివ, శివలాల్, సొసైటీ డైరెక్టర్ కుమ్మరి లావణ్య, బానోత్ వెంకటేష్, బానోత్ సుక్కో, దాస్యం శ్రీలత, మాజీ వార్డ్ మెంబర్ భాను తీరు, అజ్మీర జాను, లకావత్ లింబ్యా కిమ్యు, వీరభద్రం, లక్ష్మ, సకరు, మంగీలాల్, రామ్ కుమార్, దేవేందర్, ధరం సోత్ చత్రు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ గా తోటమల్ల

### త్వరలో మండల,నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు...

### నూతన జిల్లా కన్వీనర్... తోటమల్ల రమణమూర్తి వెల్లడి



**చర్ల, జనవరి 19, ప్రజా జ్యోతి:**

దళితుల ఐక్యతే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ ముందుకు సాగుతామని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి వెల్లడించారు. శనివారం పాల్వంచ పట్టణ కేంద్రంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో పాల్వంచ పట్టణ అధ్యక్షులు దారా చిరంజీవి అధ్యక్షతన ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలేపుల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ మాల మహానాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ సమక్షంలో నూతన జిల్లా కన్వీనర్ గా తోటమల్ల రమణమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తూ, దళితుల ఐక్యతే ప్రధాన ఏజెండాగా పని చేస్తామని వెల్లడించారు. జిల్లాలో మాలల సంక్షేమం కోసం శక్తి మేర కృషి చేస్తామని తెలిపారు. అలాగే త్వరలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, నియోజకవర్గ, మండల మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా కవి వేమన జయంతి వేడుకలు



**భద్రాచలం టౌన్, జనవరి 19(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణం లోని రాఘవ నిలయంలో ప్రజా కవి వేమన జయంతి వేడుకలను రాఘవ నిలయ రెడ్డి అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రాఘవనిలయం కార్యదర్శి రమణారెడ్డి సుధాకర్ రెడ్డి తొలుత వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 15 వ శతాబ్దానికి చెందిన ప్రజాకవి గాయకుడు ఆధ్యాత్మికవేత్త ప్రజలందరినీ సన్మార్గంలో దైవభక్తిలో బ్రతకటానికి, విలువగా బ్రతకటానికి సన్మార్గం ఎలా తెలుసుకోవాలో పద్యాల రూపంలో తెలియపరచిన మహనీయుడు అని, విశ్వదాభిరామ వినరవేమ అనగానే గుర్తొచ్చే కవి ఎవరైనా ఉన్నారా అంటే ఇన్ని వందల సంవత్సరాల తరువాత కూడా ప్రతి తరానికి గుర్తొచ్చేది వేమన అని, ఎంతో శివ భక్తుడైన వేమన రెడ్డి 5000 పైచిలుకు పద్యాలని తెలుగులో అనుసంధానం చేసి అందరికీ అర్థమయ్యేలా కవిత్వాన్ని రచించిన మహనీయుడని కొనియాడారు. అటువంటి విలువైన పద్యాలని రాబోవు తరాల వారికి అన్ని భాషల్లో అనుసంధానం చేసి భావితరాలకి అటువంటి చక్కటి పద్యాలను అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గాదె మాధవరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ రావు, మోత్కూరి వీరయ్య, యశోద రాంబాబు, మధు. షేక్ అజీమ్, శ్రీధర్ రెడ్డి, విద్యాసాగర్, చలపతి రావు, మేనేజర్ నరేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభలను జయప్రదం చెయ్యండి

### సిపిఎం నాయకుల పిలుపు

**దమ్మపేట, జనవరి 19ప్రజాజ్యోతి:**

పేదల పక్షపాతి, పోరాటాల రథసారథి అయిన సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగనున్నాయని ఆ పార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ మహాసభ లను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహసభల పోస్టర్ల ను మండల పరిధిలోని మొద్దులు గూడెం గ్రామంలో సిపిఎం నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు మారుతున్నప్పటికి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, కష్టజీవుల సమస్యలు పరిష్కారం జరగడం లేదని ఆవేదన చెందారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగక, పెరుగుతున్న ధరలతో బ్రతుకులు రోజు రోజుకు బారం అవుతున్నాయి అని అన్నారు. సిపిఎం పార్టీ గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా సమస్యల పరిష్కారమే అజేండ గా కష్టజీవుల లను ఏకం చేసి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర గల పార్టీ అని తెలిపారు .ఈ మహాసభలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జరిగిన ఉద్యమాల లోటు, పాట్లను సమిక్షించుకుని రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు కు మరింత పదును పెట్టడానికి పార్టీ అగ్ర నాయకత్వం ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశనం చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు .ఈ మహాసభలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు, బృందాకారత్, తమ్మినేని వీరభద్రం వంటి అగ్రనేతలు పాల్గొని తమ అభిప్రాయాలను, సూచనలను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ , పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు, కొలికిపోగు శ్రీనివాసరావు, నభి తదితరులు పాల్గొన్నారు.





# చలో టేకులపల్లి

### డ్రైవర్ల జిల్లా మహాసభకు తరలి రండి – టియుసిఐ





**టేకులపల్లి, జనవరి 19,ప్రజాజ్యోతి:**

చలో టేకులపల్లి డ్రైవర్ల జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కేఓసిలో బాడీలారీ యార్డులో ఆటో మోటార్ వద్ద యూనియన్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరపుల సుందర్ ఆధ్వర్యంలో జనరల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో మోటార్, జీబు, క్యాబ్, టాటా మ్యాజిక్ డ్రైవర్ల కనీస వేతనాలు చట్టబద్ధహక్కుల కోసం ఈ జిల్లా ప్రధమ మహాసభ టేకులపల్లి సేవాలాల్ గుడివాడలో నిర్వహించే కార్యక్రమానికి డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలి వారు కోరారు. భవిష్యత్తు పోరాట కర్తవ్యాలని రూపొందించుకుంటకు ఈనెల 20న టేకులపల్లిలో జరుగు మహాసభకు కదలి రావాలని డ్రైవర్లకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, ఆన్.అనిల్ ,శ్రీను, రాములు, నరేష్, వెంకటేష్, ప్రేమ్ పాల్గొన్నారు .

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పై పిర్యాదు చేసిన ఎంఆర్ పిఎస్ నేతలు



**భద్రాచలం టౌన్, జనవరి 19ప్రజాజ్యోతి:**

మందకృష్ణమాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసి రాళ్లతో కొట్టి చంపుతామని వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ ల పై ఎమ్మార్పీఎస్ మండల కమిటీ తరఫున భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడాతూ మూడు దశాబ్దల ఎమ్మార్పీఎస్ ఉద్యమం తుది దశకు చేరుకున్న నేపథ్యంలో..సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇచ్చిందన్నారు. ఓర్వలేని మాల నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారని, ఇది సమాజానికి మంచి పద్ధతి కాదన్నారు. ఇటువంటి వ్యక్తులకు సరి అయిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన సభ్య సమాజం తలవంచుకునేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తుల పై క్రిమినల్, చట్టపర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యావని, మండల అధ్యక్షులు బొక్క దినేష్ మాదిగ, గుండె సుహాసిని మాదిగ, ఎం యస్ పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షుడు కారుమంచి సతీష్, ప్రచారకార్యదర్శి పేరాల శోభన్ బాబు, కార్యదర్శి పింగిలి నాగరాజు, తిప్పనపల్లి సమతా , పుల్లూరి సంధ్య , జయంతి లంకేశ్వరి, గౌరవ అధ్యక్షులు కొక్కెరపాటి వెంకటేశ్వర్ల, సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు, కనుకు శ్రీనివాస్ , తోకల దుర్గ ప్రసాద్, అల్లెపు బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# నేడు బీఆర్ఎస్ పార్టీ మండలంలో విస్తృత స్థాయి సమావేశం

### ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగకాంతరావు రాక



**టేకులపల్లి, జనవరి19, ప్రజాజ్యోతి:**

నేడు బీఆర్ఎస్ పార్టీ మండలంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ తెలిపారు. ఆదివారం మీడియా కు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ విస్తృత స్థాయి బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగ కాంతరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ లు హాజరవుతున్నారు అని తెలిపారు. టేకులపల్లి మండల బేతంపూడి గ్రామపంచాయితీ పరిధి వెంకిట్యాతం డా గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



**బూర్గంపాడు,జనవరి19 ప్రజా జ్యోతి:**

సీఎంసహాయనిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద 45 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఆదివారం రూ.16,75,000 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వ మని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుం దన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,నియోజవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, నాయకులు భజన సతీష్, పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి,భజన ప్రసాద్, మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పై అధికారుల దౌర్జన్యం దారుణం...పండూరి



**దమ్మపేట, జనవరి19ప్రజాజ్యోతి:**

మండలకేంద్రంలోని మల్లారం గ్రామం వద్ద అసంపూర్తిగా నిర్మితమైన డబుల్ బెడ్ రూమ్ గృహాలలో గత పదిహేను రోజులుగా గుడారాలు వేసుకోని బతుకు బండిని నడుపుతున్న నిరుపేదలను రెవెన్యూ అధికారులు దౌర్జన్యం గా ఖాళీ చేయించడం దారుణమైన చర్యగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి పండూరి వీరబాబు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సమావేశమైన నాయకులు నిరుపేదల పట్ల రెవెన్యూ, పోలీస్, పంచాయితీ అధికారులు ప్రవర్తించిన తీరుపట్ల మండిపడ్డారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా నాయకులు అమర్లపూడి రాము మాట్లాడుతూ "అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తినా ఇవ్వదు" అన్నచందంగా ప్రభుత్వం, అధికారుల తీరు ఉందని, గత 8,9 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ గృహాలు నిరుపేదలు ఆశ్రయం పోందితేనే గుర్తుకువచ్చాయా అని అధికారులను రాము ప్రశ్నించారు. నిరుపేదలపై ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరును సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, వారి పై అక్రమంగా బనాయించిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోని, నిరుపేదలకు స్థలాలను మంజూరు చేసి ప్రభుత్వమే వారికి గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తోడెం దుర్గమ్మ, పెఖ్యారి జగదీష్, పి.శంకర్, గంగాధర నాగమణి, జుంజూనూరి ముక్తేశ్వరీ, కడమంచి నాగవల్లి, దాసరి సుజాత,నాగరాజు తధితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ కు చేరిన ఆలీం పాషా (ఎపి)11 టీం

**– సెమీ ఫైనల్ లో ఘనవిజయం కైవసం**

**– ఫైనల్లో సత్తా చాటాలని కోరుతున్నా ప్రేక్షకులు**

**– మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ను సొంతం చేసుకున్న ఓ పెనర్ చందర్**

**బూర్గంపహాడ్,జనవరి19, ప్రజా జ్యోతి:**

గాంధీనగర్ ప్రీమియర్ లీగ్ సెమీఫైనల్స్ లో ఆలీం పాషా లెవెన్ (ఏపీ 11) జట్టు అద్భుతమైన విజయాలను కైవసం చేసుకుంటూ ఫైనల్స్ బరిలో తొలి జట్టుగా అడుగు పెట్టింది. ఆదివారం బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక పంచాయతీ రాజీవ్ నగర్ ప్రాంతంలో జిపిఎల్ సెమీఫైనల్ మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్ సోను లెవెన్ వర్సెస్ ఆలీం పాషా లెవెన్ గా మొదలైంది. తొలుత బ్యాటింగ్ చేసేందుకు దిగిన సోను 11 టీం 10 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 60 పరుగులను సాధించింది. అయితే 61 పరుగుల టార్గెట్ ను ఛేదించేందుకు దిగిన ఆలీం పాషా 11 జట్టు కేవలం 7.2 ఓవర్లలో టార్గెట్ ను చేదించి ఆటను ముగించేసింది. ముఖ్యంగా ఓపెనర్ చందర్ 22 బాల్స్ లో 47 పరుగులను చేయడంతో పాటు, బౌలింగ్లో సైతం రెండు ఓవర్లు వేసి మూడు వికెట్లను తీసుకున్నాడు. సెమీఫైనల్ లో అద్భుతమైన ప్రతిభను కనబరిచిన ప్లేయర్ చందర్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. గాంధీనగర్ ప్రీమియర్ లీగ్ ఆరంభమైన నాటి నుండి ఆలీం పాషా 11 ఆడిన అన్ని మ్యాచ్లలో మంచి ప్రతిభను కనబరుస్తూ, తమ ముందు ఉన్న టార్గెట్ ను సునాయాసంగా చేదిస్తూ, తమ ఆడిన అన్ని మ్యాచ్లను గెలుస్తూ వచ్చారు. ఇదే రీతిలో ఫైనల్ లో సైతం ఆడి ఫైనల్స్ కప్పును కొట్టాల్సిందే అంటూ ఆలీం పాషా 11 జట్టు అభిమానులు కోరుకుంటున్నారు.



## మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కి అనూహ్య స్పందన



**బూర్గంపాడు,జనవరి19ప్రజా జ్యోతి:**

బూర్గంపాడు మండలం సారపాకలోని బ్రిలియంట్ జూనియర్ కలాశాల నందు ఆదివారం నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించింది.మండలంలోని పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు దాదాపు 160 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా కలాశాల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. పబ్లిక్ పరీక్ష రాయబోవు విద్యార్థులకు మాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులో ఇంకా ఎక్కువ పట్టు సాధించేలా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని తమ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు.ఈ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన ప్రతి స్కూల్ విద్యార్థులకు బహుమతులను రిపబ్లిక్ డే న బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగే కార్యక్రమములో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు డాక్టర్ బి ఎన్ ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం, తల్లితండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా పర్యటన

**దమ్మపేట,జనవరి19ప్రజాజ్యోతి:**

అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దగొల్లగూడెం పంచాయితీ పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామంలో జరిగిన శుభకార్యాలలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని, అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకులు పోతినేని శ్రీరామవెంకట్రావ్, కక్కిరాల రత్నాకర్ రావులను వారి గృహంలో ప్రత్యేకంగా కలసి పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితి పై కుటుంబ సభ్యులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, మండల నాయకులు జలగం వాసు, దారా యుగంధర్, మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, పాకనాటి శ్రీనివాసరావు తధితరులు పాల్గొన్నారు.



## ఐఎన్ టీయుసి సెంట్రల్ కమిటీలో కొత్తగూడెం నాయకులకు స్థానం

**రజాక్ ను సన్మానించిన ఏరియా నాయకులు**

**రుద్రంపూర్ సింగరేణి, జనవరి 19ప్రజా జ్యోతి:**

ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ కమిటీలో కొత్తగూడెం కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చినందుకు, స్థానం కల్పించినందుకు కొత్తగూడెం సింగరేణి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను ఆదివారం కార్మికులు సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ..ఐ ఎన్ టీ యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, సింగరేణి ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సెంట్రల్, వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కృషి తో పలువురు ముఖ్య నాయకులకు స్థానం కల్పించి డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా బూటుక రాజేశ్వర్ రావు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా , సివిల్ డిపార్ట్మెంట్ మల్లారపు కొమరయ్య, జె విర్ ఓసీ నుండి పోశం శ్రీనివాస్, కిష్టారం నుండి హెచ్ ఓ ఎం అశ్వక్, తదితరులకు సెంట్రల్ కమిటీలో స్థానం కల్పించడంలో కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బూటుక రాజేశ్వర్, చిలక రాజయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య, సకినాల సమ్మయ్య, చెనిగరపు కుమార్, రామ్ శంకర్, చిట్టి బాబు, ప్రభాకర్, రూపేష్, భరత్, కోటేశ్వరరావు, రెడ్డి బ్రదర్స్ , జాడి ప్రసాద్, జానీ పాషా, సత్తెరాజు, కళ్యాణ్, షరీఫ్, భాస్కర్, డేవిడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో వ్యక్తి మృతి

**ఇల్లందు, జనవరి 19, ప్రజాజ్యోతి:**



అప్పుల బాధతో రెడ్డబోయిన సుమంత్ (36) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు సత్యనారాయణపురంకు చెందిన రెడ్డబోయిన సుమంత్ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో కొంత అప్పులు చేసి అవి కట్టే పరిస్థితి లేకపోవడంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## చిన్న పత్రికల నూతన కమిటీ ఎన్నిక

**జూలూరుపాడు,జనవరి 18ప్రజా జ్యోతి:**

చిన్న పత్రికలపై ప్రభుత్వం కొందరు అధికారులు చిన్నచూపు చూస్తున్నారని విలేకరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలం కేంద్రంలో ఆదివారం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో చిన్న పత్రికల మండల అధ్యక్షుడిగా స్టూడియో 4న్యూస్ భూక్య వీరు నాయక్ ను మండల ఉపఅధ్యక్షులుగా తెలంగాణ టైమ్స్ పత్రిక కంచ పోగు నరసింహారావును న్యూస్ లైన్ పత్రిక రమేష్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షులు వీరు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చిన్న మీడియా పత్రికలపై ప్రభుత్వాలు, అధికారులు చిన్నచూపు మానుకోవాలని పెద్ద పత్రికలకు ధీటుగా ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పనిచేస్తున్న పత్రికలపై అనునిత్యం ఏదో ఒక సందర్భంలో కొందరు నాయకులు అవహేళనగా మాట్లాడుతూ కించపరుస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ 99 టీవీ న్యూస్ రిపోర్టర్ గోపి నాయుడు, మన భద్రాద్రి పత్రిక బురం రమేష్, ప్రజావాణి పత్రిక భూక్య శంకర్, ప్రజా దర్బార్ చాపలమడుగు నరసింహారావు, పైనించే సూర్యుడు పత్రిక ఎస్కే యూసుఫ్ పాషా, భూక్య రమేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రై'వేటు'పై పర్యవేక్షణేదీ..?

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 19 (ప్రజాజ్యోతి):*

జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల సంఖ్య ఏటికేడు పెరుగుతున్నా వాటి పర్యవేక్షణపై వైద్యారోగ్యశాఖ నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యసేవలను వ్యాపారంగా మలుచుకున్న కొందరు.. వైద్యం పట్ల అవగాహన లేకపోయినా మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నెలకొల్పి.. వైద్యులు, సిబ్బందిని నియమించి కార్పొరేట్ తరహాలో సాధారణ వైద్యం అందిస్తున్నారు. చట్ట నిబంధనలకు విరుద్ధంగా పరిమితుల్లేని కార్యకలాపాలు చేస్తూ.. పర్యవేక్షణ అధికారులకే అనైతిక హుకుమ్ ను జారీ చేస్తున్నారు. ఇలాంటి ఆసుపత్రుల నిర్వహణకు వైద్య ఆరోగ్య శాఖ నుండి నిర్దిష్టమైన నిబంధనలు ఉన్న.. వాటిని గుడ్డిలో మెల్ల లాగా ఆసుపత్రిల యాజమాన్యం చూపిస్తూ ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సైతం తూతూ మంత్రంగానే విధులు నిర్వహిస్తు.. ఉదాసీనత ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం విచ్చలవిడిగా వ్యవహరిస్తోంది. జిల్లాలో కొన్ని ఆసుపత్రులు నిజాయితీగా వైద్యసేవలందిస్తుండగా మరికొన్ని ఆసుపత్రులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. క్రమేపీ వైద్యాన్ని పరిమితికి మించిన వ్యాపారంగా మలిచిన కొందరి వల్ల.. జిల్లాలోని నిరుపేద ప్రజలు విలాసవంతమైన ఆర్థిక వేటకు గురవుతున్నారు.

**మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిబంధనలు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికారికంగా 300పైగా ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి. వీటితో పాటు అనధికారికంగా కూడా కొన్ని ఆసుపత్రులు, ల్యాబులు నడుస్తున్నాయి. ఇందులో మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఎన్ని..? వాటి నిబంధనలు ఏంటి..? ఏమేరా అవి ఎన్ఏబిహెచ్ (నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్) ప్రమాణాలను పాటిస్తున్నాయి..? అన్న అంశాలు జిల్లా వైద్యాధికారులకే తెలుసు. ఇవన్నీ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న నిర్దిష్ట నిబంధనలను అనుసరించి కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉంటుంది. అందులో ప్రధానంగా లైసెన్స్ నుండి మొదలుకొని ఆసుపత్రి సమర్థతను.. వైద్య పరికరాలు, అర్హత గల వైద్యుల రూపంలో చూపించాల్సి ఉంటుంది. అవసరమైన అధునాతన వైద్య పరికరాలు, టెస్టింగ్ ఫెసిలిటీస్ (డయాగ్నోస్టిక్ సెంటర్), ఎంఆర్ఐ, సిటీస్కానర్, ల్యాబ్ టెస్టులు, ఎలక్ట్రోకార్డియేగ్రామ్స్ మొదలుకున్నవి. దీంతోపాటు అత్యవసర సేవలకు అవసరమైన వైద్య పరికరాలు, సదుపాయాలు అన్ని కూడా ఈ మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనే ఉండాల్సి ఉంటుంది. రోగులకు ఒకేచోట సమర్థవంతమైన వైద్య సేవల కోసం వివిధ విభాగాలలో సర్జన్స్, కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, ఆర్థోపెడిక్, అనస్తేసియా, పీడియాట్రిక్, గైనకాలజిస్ట్ లాంటి నిపుణులు ఆసుపత్రిలోనే 24 గంటలు అందుబాటులోనే ఉండాలి.

**అరకొర వసతులతోనే మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వసూళ్లు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిబంధనల మేర ఉండవలసిన ఏ సౌకర్యాలు ఉండవు. కొన్నిచోట్ల ల్యాబులు, ఆపరేషన థియేటర్లలతో పాటు కనీస సౌకర్యాలు కూడా కరువు అవుతుంది. అర్హత ఉన్న సిబ్బందిని నియమించడంలోను ఆసుపత్రి నిర్వహకులు విఫలమవుతున్నారు. ఒక్కో ఆసుపత్రిలో ఎవరో ఒకరే సర్జన్, స్పెషలిస్ట్ అయి ఉంటారు. మిగిలిన సర్వీసులన్నిటికీ కూడా ఇతర ఆసుపత్రుల పైనే ఆధారపడాల్సి ఉంటుంది. కనీసం నర్స్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ నియామకాల్లోనూ సమర్థులను ఎంచుకోవడంలో విఫలమవుతున్నారు. నెలవారి తక్కువ జీతానికి పని చేస్తే చాలు.. కనీస అర్హత అనుభవం లేకపోయినా పరవాలేదు అన్నట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సరైన హౌస్ కీపింగ్ నిర్వహణ లేక మరుగుదొడ్లు, బాత్రూంలు దుర్వాసన వెదజల్లుతుంటాయి. ఆసుపత్రులు, ల్యాబుల్లోని వ్యర్థాలన్నీ డ్రైనేజీల్లో పడేయడంతో ఆసుపత్రి పరిసరాల్లో దుర్వాసనలు వస్తూ ఉంటాయి. పట్టణాల్లోని పలు ఆసుపత్రుల్లో లిఫ్టుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. కొన్ని ఆసుపత్రుల్లో అసలు లిఫ్టులే లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనితోపాటు అనేక ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్య ప్రధానంగా ఉంటుంది. ఆసుపత్రికి వచ్చిన వాళ్ళ కార్లు, బైక్ లు రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సి వస్తోంది. బయట మాత్రం మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బోర్డులు తగిలించుకొని లోపల అంతా డొల్ల వ్యవహారమే నడుస్తుందన్న అపవాదు ఈ ఆసుపత్రులు మూటగట్టుకున్నాయి. బిల్లులు మాత్రం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ప్రామాణికాల ప్రకారమే వసూలు చేస్తూ ఉంటారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సైతం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఇలాంటి ఆసుపత్రులపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

## ఓ ఆసుపత్రిలో సిసి కెమెరా కలకలం




మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల పేరిట సామాన్య ప్రజలను ఆర్థిక దోపిడి చేయడమే కాకుండా కొందరు వైద్యులు వారిపట్ల అనైతికంగా వ్యవహరిస్తున్నారు. చట్టప్రకారం ఉండవలసిన నిబంధనలు తుంగలో తొక్కుతూ తమ స్వార్థ ప్రయోజనాలకే మక్కువ చూపిస్తున్నారు కొందరు వైద్యులు. జిల్లా కేంద్రంలోని మల్టీ స్పెషాలిటీ పేరుతో కొనసాగుతున్న ఓ ఆసుపత్రిలో సిసి కెమెరాల కలకలం రేపింది. ఆసుపత్రిలోని ఈసిజి విభాగంలో సిసి కెమెరా ఏర్పాటు చేసి ఓ వైద్యుడు ఆడవారి చాయ చిత్రాల పట్ల వికృత ఆనందాన్ని పొందాడని తెలుస్తుంది. నిబంధనల ప్రకారం ఈ గదిలో సిసి కెమెరాల ఏర్పాటు నిషేదం. కాని ఈ వైద్యుడు మహిళల పట్ల దురుద్దేశంతోనే ఏర్పాటు చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఈ విషయాన్ని గ్రహించిన ఓ మహిళా భర్త ఈ సిసి కెమెరాల భాగోతాన్ని తెరపైకి తెచ్చినట్లు సమాచారం. ఈ అంశంపై బాధితురాలు భర్త 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి.. పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయకపోవడంతో వైద్యునిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తుంది. అయితే ఈ అంశంపై పోలీసులు సైతం సదరు ఆసుపత్రి యాజమాన్యాన్ని సిసి కెమెరా తొలగించాలని ఆదేశాలు ఇచ్చినా కొంతకాలం వరకు వైద్యుడు ఏం పట్టనట్టు వ్యవహరించడం పట్ల అతని అనైతిక ధోరణి ఎలాంటిదో తెలుస్తుంది. ఇప్పటికైనా ఇలాంటి కామరూపం దాల్చిన వైద్యుడి పట్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా నినాదాలు వినిపిస్తున్నాయి.

## పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం..

**డీఎం & హెచ్ఓ భాస్కర్ నాయక్**



జిల్లాలోని కొన్ని ఆసుపత్రులపై పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ఆసుపత్రికి మా బృందం వెళ్లి పరిశీలన చేస్తాం. నిబంధనల మేరకు నిర్వహణ లేకపోతే అట్టి ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటాం. ఈసీజీ రూములలో సిసి కెమెరాలు నిషేధం. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

*ఇల్లందు, జనవరి 19, ప్రజాజ్యోతి:*

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జియం వి.కృష్ణయ్య కోరారు. ఆదివారం అధికారులతో జరిగిన సమావేశంలో జియం మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్డ్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా రక్షణ అధికారి రామస్వామి, డిజియం (ఇఅండ్ యం) నాగరాజు నాయక్, ప్రాజెక్ట్ అధికారి కృష్ణమోహన్, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా సివిల్ అధికారి వెంకటేశం, అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, అంజి రెడ్డి, కె. రామదాసు, మధుబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ ను జయప్రదం చేయండి

**మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ**



*ములకలపల్లి, జనవరి 19, ప్రజాజ్యోతి:*

ఈనెల 21న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు మహాసభ ను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం తిమ్మంపేట గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జనవరి 21 2024 నాటికి మార్క్సిస్ట్ మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంలో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేసేలా రచనలను అధ్యయనం చేయాలని, సభలు, సమావేశాలు నిర్వహించాలనీ పిలుపునిచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల జనవరి 21 హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సభలో మాస్ లైన్ పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ప్రసంగాలు ఉంటాయని అన్నారు. ముగింపు సభకు పార్టీ శ్రేణులు, విప్లవ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యర్రగొర్ల రామారావు, నకిరకంటి నాగేశ్వరరావు, పుప్పాల నాగేశ్వరరావు గడ్డం వెంకటేష్, చుక్క శ్రీను, సోయం వెంకటేష్, కోర్సా వెంకటేష్, సున్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



*ములకలపల్లి, జనవరి 19, ప్రజాజ్యోతి:*

మండలంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరయ్యారు. ముందుగా కొత్తగంగారం గ్రామంలో జరిగిన ప్రవీణ్ నందిని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అశ్విరదించారు. జగన్నాధపురం గ్రామంలోని మజ్జిద్ – ఏ – మహమ్మదీయా లో జరిగిన ఎండి యూసఫ్ కుమార్తె నిఖా వేడుకలో పాల్గొని శుభ ఆశీస్సులు అందించారు. అనంతరం గండిప్రోలు గ్రామంలో ములకలపల్లి మాజీ ఎంపీపీ శాంతమ్మ మనవరాలు అస్మిత నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని దివించారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, నాయకులు కారం సుదీర్, గాదె తిరుపతి రెడ్డి, అడపా నాగేశ్వర రావు, అనుమాల సత్యనారాయణ, సురభి రాజేష్, పాలకుర్తి రత్నభూషణం, కొమ్మిరాజు శ్రీనివాస్, వేముల రోశయ్య, పాలకుర్తి రవి, గుంటూరు సాయిరాం, పాలకుర్తి సుమిత్, సోయం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఓదార్పు



**దమ్మపేట, జనవరి 19 ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని అప్పారావు పేట, నాచారం గ్రామాలలో అనారోగ్యం తో మరణించిన కారుమంచి సత్యవతి, మస్కట్ల బజారమ్మ, తన్నీరు నాగమణి ల పార్ధీవదేహాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ సందర్శించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం అధ్యక్షులు యెల్లిన రాఘవ రావు, మండల సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, చిన్నంశెట్టి యుగంధర్, దాసరోజు బ్రహ్మం తధితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి



**ఇల్లెందు, జనవరి 19, ప్రజాజ్యోతి:**

పద్మశాలి కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలని పద్మశాలి కుల నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో గల మామిడి తోటలో 24 ఏరియా పద్మశాలి వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వనభోజనా కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయాలలో రాణించాలని, కుల బంధువులు ఎన్నికలలో పోటీ చేస్తే మద్దతు తెలపాలన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుంటామని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దాసరి రాజారామ్, రాజేశ్వరరావు, చంద్రయ్య, లక్ష్మణరావు, వెంకటరాజు, మాటేటి మధు, వరలక్ష్మి, మల్లేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికై స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**ఇల్లందు, జనవరి 19, ప్రజాజ్యోతి:**



ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారానే 2వ వార్డులోనే ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం జరుగుతుందని 2వ వార్డు కాంగ్రెస్ కమిటీ నేతలు స్పష్టం చేశారు. పిహెచ్సి నిర్మాణం పేరుతో వివాదం చేయవద్దని కోరారు. ఆదివారం 2వ వార్డులో నిర్మించనున్న ప్రైమరీ హెల్త్ సెంటర్ కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య, కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ లు స్థలాన్ని పరిశీలించారు. 2వ వార్డులోని హనుమాన్ గుడి వెనుక గల ఖాళీ స్థలంలో హాస్పిటల్ నిర్మించాలని కొందరు స్థానిక ప్రజలు తెలుపగా, హనుమాన్ గుడి స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించవద్దని కొందరు భక్తులు వ్యతిరేకించడం సరి కాదన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య రెండవ వార్డులో అనువైన స్థలం కోసం పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను కోరడం జరిగిందని, హనుమాన్ గుడి వెనక ఖాళీ స్థలంలో ఆసుపత్రి నిర్మించాలని ఎంత మంది కోరుకుంటున్నారో, వద్దని ఎంతమంది వ్యతిరేకిస్తున్నారో వారం దరూ కలిసి లిఖితపూర్వకంగా సంతకాల సేకరణతో తనకు అందించాలని ఇరువర్గాలకు ఎమ్మెల్యే సూచించినట్లు పేర్కొన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ హనుమాన్ గుడి స్థలంలోనే పిహెచ్సి నిర్మించాలని ఎమ్మెల్యేను కోరినట్లు, త్వరలోనే పిహెచ్సి శంకుస్థాపనకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీని, స్థానిక ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా, తప్పుడు ప్రకటనలు ఇవ్వడం మంచి పద్ధతి కాదని సూచించారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీని అవమానపరిచేలా వ్యవహారిస్తే ఊరుకోమని హెచ్చరించారు. 2వ వార్డులో ఎలాంటి అభివృద్ధి జరిగినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే చేస్తుందని స్పష్టం చేశారు.

# కన్నులపండువగా రామయ్య నిత్య కల్యాణం



**భద్రాచలం, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోకంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# షటిల్ బాల్ బ్యాట్మింటన్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన డిజిఎం ను సన్మానించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సీ



**కొత్తగూడెం సింగరేణి, జనవరి 19 ప్రజాజ్యోతి:**

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని జి ఎం పర్సనల్ వెల్ఫేర్ & ఆర్ సి కె శ్రీనివాస రావు ఛాంబర్ లో శనివారం కోల్ ఇండియా స్థాయి లో ఎస్ ఈసిఛ ఎల్ ఆధ్వర్యంలో బిలాస్పూర్ లో జరిగిన షటిల్ బాల్ బ్యాట్మింటన్ వెటరన్ డబుల్స్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన డి జిఎం (ఫారెస్ట్) ఏబివహరి నారాయణ ను జి ఎం(వెల్ఫేర్) & ఆర్ సి కే.శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించి అభినంధించారు. ఈ కార్యక్రమంలో జి ఎం (వెల్ఫేర్) & ఆర్ సి కే.శ్రీనివాస రావు తో పాటు డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(ఐటి ) హరి శంకర్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, గుర్తింపు సంఘం (ఏఐటిరయూసి) 'సెంట్రల్ సెక్రటరీ వం గా వెంకట్, బ్రాంచ్ సెక్రటరీ ఎస్ వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఏఐటిరయూసి)జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎం సి ఫాస్నెట్, వెల్ఫేర్ పి ఏ కే.వర ప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు ,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

**భద్రాచలం, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

